# డిమాండు సంఖ్య XXVIII
# 2012-2013

## పశు సంవర్ధక మరియు మత్స్యశాఖలు

**పి. విశ్వరూప్**

పశుసంవర్ధక, పాడిపరిశ్రమ, మత్స్య మరియు
శ్రీ వేంకటేశ్వర పశువైద్య విశ్వవిద్యాలయ శాఖామాత్యులు

# విషయసూచిక


| | వివరములు | పేజి నెం. |
|---|---|---|
| I | **పశుసంవర్ధక శాఖ** | |
| 1) | ఉపోద్ఘాతము | 1 |
| 2) | పశుగణాభివృద్ధి కార్యక్రమములు | 2 |
| 3) | పశుగ్రాసాభివృద్ధి కార్యక్రమములు | 2 |
| 4) | గొర్రెల అభివృద్ధి కార్యక్రమములు | 3 |
| 5) | కోళ్ళ అభివృద్ధి కార్యక్రమములు | 3 |
| 6) | పశు ఆరోగ్య కార్యక్రమములు | 3 |
| 7) | మానవ వనరుల అభివృద్ధి | 4 |
| 8) | ప్రత్యేక పథకములు | 5 |
| 9) | మిల్క్‌మిషన్ | 5 |
| II | **శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయము** | 6 |
| III | **సచివాలయ ఆర్థిక సేవలు** | 6 |
| IV | **మత్స్య శాఖ** | 7 |
| 1) | ప్రణాళికేతర పథకాల వివరములు | 7 |
| 2) | ప్రణాళిక పథకాల వివరములు | 7 |
| | ఎ) కేంద్ర ప్రతిపాదిత పథకములు | 8-11 |
| | బి) సాధారణ రాష్ట్ర ప్రణాళికా పథకములు | 11-15 |

# డిమాండు సంఖ్య. XXVIII

2012-2013

## పశు సంవర్ధక శాఖ మరియు మత్స్యశాఖలు

గౌరవనీయ సభాధ్యక్షా,

2012-2013 సంవత్సరానికి రూ. 134363.56 లక్షల పశు సంవర్ధక శాఖ మరియు మత్స్యశాఖల డిమాండు నెం. 28 (శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయమునకు సహాయము మరియు సచివాలయ ఆర్థిక సేవలతో కలిపి) వివరాలను సభకు సమర్పిస్తున్నాను.

(రూ. లక్షలలో)

| వరుస సంఖ్య | శాఖ | ప్రణాళికేతర | ప్రణాళిక | మొత్తం |
|---|---|---|---|---|
| I | పశు సంవర్ధక శాఖ | 62967.73 | 26972.27 | 89940.00 |
| II | మత్స్య శాఖ | 5258.83 | 18433.95 | 23692.78 |
| III | శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయము | 15500.00 | 5000.00 | 20500.00 |
| IV | సచివాలయ ఆర్థిక సేవలు | 230.78 | – | 230.78 |
| | **మొత్తం** | **83957.34** | **50406.22** | **134363.56** |

**శాఖల వారిగా వివరాలు ఈ క్రింద చూపబడినవి.**

## I. పశుసంవర్ధక శాఖ

చిన్న, సన్నకారు రైతులకు, వ్యవసాయకూలీలకు ఉపాధి కల్పించి వారి ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచటంలో పశు సంవర్ధన రంగం ప్రముఖపాత్ర నిర్వహిస్తోంది. గ్రామీణాభివృద్ధిలో పశుపోషణరంగానికి గల కీలకపాత్రను ప్రణాళిక సంఘం కూడా గుర్తించినది.

2012-2013 సంవత్సరానికి, పశు సంవర్ధక శాఖ కొరకు రూ. 89940.00 లక్షల డిమాండును ప్రతిపాదించడమైనది. వివిధ పద్దుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

(రూపాయలు లక్షలలో)

| | | |
|---|---|---|
| 1 | ప్రణాళికేతర పద్దులు | 62967.73 |
| 2 | ప్రణాళికా పద్దులు (గిరిజన ప్రాంత ఉప ప్రణాళికతో సహా) | 20537.08 |
| 3 | మూలధన పరివ్యయం | 6435.19 |
| 4 | రుణాలు | – |
| | మొత్తం | 89940.00 |

## 1) పశుగణాభివృద్ధి కార్యక్రమాలు:-

5143 పశువైద్య కేంద్రాలు, 3280 గోపాలమిత్ర కృత్రిమ గర్భధారణ కేంద్రాలు మరియు 652 ప్రైవేట్ కృత్రిమ గర్భధారణ కేంద్రాలు, జె.కె.ట్రస్ట్ కేంద్రాలు, బి.ఎ.ఐ.ఎఫ్. కేంద్రాలు మరియు డైరీ యూనియన్ కేంద్రాల ద్వారా పశువులకు కృత్రిమ గర్భధారణ సేవలందించడం ద్వారా మేలుజాతి పాడిపశువులను ఉత్పత్తి చేసి తద్వారా రాష్ట్రంలో పాల ఉత్పత్తిని అధికం చేయు ఉద్దేశ్యంతో కృత్రిమ గర్భధారణలతో సంకరజాతి పశూత్పత్తి విధానము అమలు చేయబడుచున్నది.

భారత ప్రభుత్వము ఎన్.పి.సి.బి.బి. పథకము కొరకు మంజూరి చేయబడిన 36.06 కోట్ల నిధులలో 2011-12 సంవత్సరానికిగాను జె.కె. ట్రస్ట్ సంస్థకు అంగీకారము ప్రకారము దూడల ఉత్పత్తి కొరకు రూ॥లు 360 లక్షలు పొందుపరుచడమైనది. 2012-13 సంవత్సరానికి రూ. 1000 లక్షలు కేటాయించడమైనది.

- **పశువులకు బీమా సౌకర్యము కల్పించు కార్యక్రమము**

పశు మరణాల ద్వారా రైతులు ఆర్థికంగా నష్టపోకుండా కాపాడడానికి, కేంద్రప్రభుత్వ ప్రాయోజిత పశువుల బీమా పథకము రాష్ట్రప్రభుత్వము అమలు పరచుచున్నది. ఈ పథకము ద్వారా డిశంబర్ 2011 నాటికి 4.64 లక్షలు పశువులకు బీమా సౌకర్యాన్ని కల్పించడమైనది.

## 2. పశుగ్రాసాభివృద్ధి

రాష్ట్రంలో పెద్ద ఎత్తున పశుగ్రాసాభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకొరకు 2011-12 సంవత్సరంలో వివిధ పథకాలతోపాటు వినూత్నంగా మహాత్మాగాంధి ఉపాధి పథకమునకు రూ॥ 23000 లక్షలు రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకమునకు 970.00 లక్షలు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పశుగ్రాసాభివృద్ధి కార్యక్రమాల కొరకు రూ. 622 లక్షలు మరియు సాధారణ రాష్ట్ర ప్రణాళిక యందు 185 లక్షలు కేటాయించి ముమ్మరంగా పశుగ్రాసాభివృద్ధి కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వము చేపట్టుచున్నది.

2012-13 సంవత్సరానికిగాను పశుగ్రాసాభివృద్ధి కొరకు రాష్ట్ర సాధారణ ప్రణాళిక యందు రూ. 640.90 లక్షలు మరియు కేంద్రప్రభుత్వ ప్రాయోజిత పథకాల కొరకు రూ॥ 808.00 లక్షలు కేటాయించడమైనది.

## 3. గొర్రెల అభివృద్ధి కార్యక్రమాలు

350 లక్షల గొర్రెలు, మేకల పెంపకము చేపడుతున్న 7 లక్షల గొర్రెలు, మేకల పెంపకము దారుల కుటుంబాల సంక్షేమార్థము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సమాఖ్య రాష్ట్రంలో 22 జిల్లాలో గల 5384 ప్రాథమిక గొర్రెల, మేకల పెంపకందారుల సహకార సంఘాల ద్వారా వివిధ సంక్షేమ కార్యక్రమములు చేపట్టుచున్నది.

ఆంధ్రప్రదేశ్ పశుసంవర్ధకశాఖ గొర్రెలు, మేకల ఆరోగ్య సంరక్షణ నిమిత్తము సంవత్సరానికి రెండుసార్లు ఉచితంగా నట్టల నివారణ కార్యక్రమాన్ని చేపట్టుచున్నది.

2011-12 సంవత్సరానికిగాను రూ. 125.00 లక్షలు గొర్రెల బీమా పథకానికి మరియు రూ. 300 లక్షలు గొర్రెలలో నట్టల నివారణ కార్యక్రమానికి కేటాయించబడినవి. అదేవిధంగా 2012-13 సంవత్సరానికి గొర్రెలు బీమా పథకానికి 250 లక్షలు, నట్టల నివారణ కార్యక్రమానికి రూ. 545 లక్షలు కేటాయించడమైనది.

## 4. కోళ్ళ అభివృద్ధి కార్యక్రమాలు:

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగంలో కోళ్ళ పెంపకం చాలా త్వరితగతిన విస్తరిస్తున్న భాగం. ఆంధ్రప్రదేశ్, 2013 కోట్ల కోడిగ్రుడ్లు మరియు 30 కోట్ల బ్రాయిలర్ కోళ్ళు ఉత్పత్తి చేసి, దేశంలో ప్రథమ స్థానంలో ఉన్నది. కోళ్ళపెంపకం గ్రామీణుల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచుకోవడంలో ప్రముఖ పాత్ర వహిస్తున్నది. కోళ్ళ పరిశ్రమ ద్వారా చాలా మంది ప్రజలకు ఉపాధి కల్పించబడుచున్నది మరియు గ్రామీణ పేద వర్గాలవారికి అదనంగా ఆదాయం లభిస్తోంది.

గ్రామీణ ప్రాంతాలలో పెరటికోళ్ళ పెంపకాన్ని ప్రోత్సహించడానికి కడప, నెల్లూరు, విజయనగరం మరియు మెదక్ జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 80:20 నిష్పత్తితో (హేచరీస్) ఏర్పాటు, అదేవిధముగా వరంగల్ జిల్లాలో గల మామునూర్ క్షేత్రాన్ని పటిష్ట పరుచుటకు ప్రతిపాదించడమైనది. 2011-12 సంవత్సరానికి (డిశంబర్ 2011 వరకు) రూ. 333.50 లక్షలు పెరటికోళ్ళ పెంపకము కొరకు కేటాయించబడగా, 2011-13 సంవత్సరానికి 259.50 లక్షలు కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత పథకాల యందు కేటాయించడమైనది.

## 5. పశు ఆరోగ్య కార్యక్రమాలు

రాష్ట్రములో 20 బహుళార్ధ పశువైద్యశాలలు, 3 సూపర్ స్పెషాలిటీ పశువైద్యశాలలు, 278 పశువైద్యశాలలు, 1826 వెటర్నరీ డిస్పెన్సరీలు, 3110 గ్రామీణ పశువైద్య కేంద్రాలు పశువైద్య సేవలు అందించుచున్నవి. వెనుకబడ్డ మరియు గిరిజన ప్రాంతాలలోని రైతులకు పశు ఆరోగ్య సేవలు అందించుటకు 42 సంచార పశు వైద్యశాలలు పనిచేయుచున్నవి.

రైతులకు మెరుగైన పశువైద్య సేవలందించుటకు మరియు పశువైద్య సేవలను విస్తృతపరుచుటకు రాష్ట్రంలో గల 500 గ్రామీణ పశువైద్య కేంద్రాలను పట్టభద్రులైన పశువైద్యులు పనిచేసే పశువైద్యశాలలుగా ఏర్పాటు చేసి ఉన్నతస్థాయికి తీసుకురావడమైనది.

సమర్థవంతమైన వ్యాధి చికిత్సకు సకాలంలో వ్యాధి నిర్ధారణ అవసరము. ఇందుకుగాను రాష్ట్రంలో (22) పశువ్యాధి నిర్ధారణ ప్రయోగశాలలు పనిచేయుచున్నవి. ఈ కేంద్రాలన్నిటిని సమన్వయపరచి, సమర్థవంతంగా నిర్వహించడానికి రాష్ట్రస్థాయిలో హైదరాబాదు నందు వ్యాధి పరిశీలన మరియు పరిశోధన కేంద్రము పని చేయుచున్నది.

వివిధ అంటువ్యాధుల నుండి పశుగణాన్ని రక్షించడానికి హైదరాబాదులోని వెటర్నరీ బయోలాజికల్ రీసెర్చి సంస్థ యందు 2011-12 సంవత్సరములో (డిసెంబరు 2011 వరకు) 673.40 లక్షల డోసుల టీకామందుల ఉత్పత్తి జరిగినది.

పశువులలో ప్రబలే గాలికుంటు వ్యాధి, బ్రూసిల్లోసిస్ మరియు గొర్రెల, మేకలలో ప్రబలే పి.పి.ఆర్. వ్యాధులను సమర్థవంతంగా అరికట్టుటకు, కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత వ్యాధి నిరోధక పథకాలను అమలు పరిచి మన రాష్ట్రాన్ని అట్టి పశువ్యాధుల రహిత ప్రాంతంగా తీర్చిదిద్దుటకు కృషి చేయడం జరుగుతున్నది.

2011-12 సంవత్సరంలో (డిశంబరు 2011 నాటికి) 1132.37 లక్షలు పశువులకు చికిత్సలు 810.40 లక్షల పశువులకు టీకాలు మరియు 6.37 లక్షల పశువులకు క్యాస్ట్రేషన్‌లను, పశుసంవర్ధక శాఖ నిర్వహించినది. పశు ఆరోగ్య సంరక్షణకు 2012-13 సంవత్సరానికి రూ।। 895.28 లక్షలు కేటాయించడమైనది.

## 6. మానవ వనరుల అభివృద్ధి

శిక్షణా కార్యక్రమాలద్వారా, నాణ్యమైన, శక్తివంతమైన మానవ శక్తి అభివృద్ధి కొరకు పశు సంవర్ధక శాఖ సిబ్బంది శిక్షణతోపాటు రైతులకు అవగాహనా కార్యక్రమాలు నిర్వహించుటకు జిల్లా, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రస్తుతము 3 రాష్ట్ర స్థాయి, 7 ప్రాంతీయ స్థాయి మరియు 20 జిల్లా స్థాయి శిక్షణా కేంద్రములు పనిచేయుచున్నవి. 2011-12 సంవత్సరములో (డిసెంబరు 2011 వరకు) 4,581 సిబ్బంది రాష్ట్రములోని వివిధ శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందారు.

రాష్ట్రములోని పశువైద్య వృత్తి క్రమబద్ధీకరణ విషయంలో పర్యవేక్షించుటకు మరియు నిరంతర వృత్తి విద్య నందించే కార్యక్రమాలు నిర్వహించుటకు ఆంధ్రప్రదేశ్ పశువైద్య మండలి పనిచేయుచున్నది. 2011-12 సంవత్సరానికి రూ।। 16 లక్షలు వృత్తి నైపుణ్యతా సామర్థ్యము అభివృద్ధి కొరకు కేటాయించబడగా, రూ।। 16 లక్షలు 2012-13 సంవత్సరానికి కేటాయించడమైనది.

## 7. ప్రత్యేక పథకాలు

- **పశుక్రాంతి పథకము**

రాష్ట్ర ప్రభుత్వము 2011-12 సంవత్సరములో ప్రణాళికల పద్దులలో రూ. 1650 లక్షల బడ్జెటు కేటాయింపుతో 50% రాయితీతో పాడిపశువుల పంపిణీ, 50% రాయితీతో దూడల దాణా సరఫరా, పావలా వడ్డీ పథకములు చేపట్టడమైనది. 2012-13 సంవత్సరానికి రూ॥ 1650.00 లక్షలు పథకానికి కేటాయించడమైనది.

- **జీవక్రాంతి పథకము**

జీవక్రాంతి పథకములో 50% రాయితీతో పొట్టేలు పిల్లల పంపిణీ, విత్తనపు పొట్టేళ్ళ పంపిణీ, గొర్రెలు/మేకల యూనిట్ల పంపిణీ చేయుటకు 2011-12 సంవత్సరానికి రూ॥ 325 లక్షలు ప్రణాళిక పద్దులకై కేటాయించబడగా, 2012-13 సంవత్సరానికి రూ. 325.00 లక్షలు కేటాయించడమైనది.

## 8. మిల్క్‌మిషన్ :

భారతదేశంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పాల ఉత్పత్తిలో రెండవ స్థానములో ఉన్నది. నాలుగు సంవత్సరాల వ్యవధిలో రోజుకు 3.8 లీటర్ల ఉత్పత్తి సామర్థ్యమున్న మన పశువుల పాల ఉత్పాదకతను అభివృద్ధి పరుచుటకు, ప్రస్తుతము రోజుకు ఉత్పత్తి అయ్యే 298.10 లక్షల లీటర్ల (2010-11 సంవత్సరంలో) పాలఉత్పత్తిని మరియు ప్రస్తుతం ప్రతి మనిషికి లభించే 269.25 గ్రాముల సగటు పాల లభ్యతను అభివృద్ధిపరిచే లక్ష్యంతో రాష్ట్రంలో మిల్క్‌మిషన్ కార్యక్రమాన్ని 2011-14 వరకు నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వము ప్రణాళిక రూపొందించినది.

2011-14 వరకు 4 సంవత్సరాలలో, అట్టి లక్ష్యాలను సాధించుటకు గాను రాష్ట్ర మిల్క్‌మిషన్ ద్వారా వివిధ కార్యక్రమములు చేపట్టుటకు రూ. 2234.34 కోట్లతో పశుసంవర్ధకశాఖ ప్రతిపాదించినది. 2012-13 సంవత్సరానికి రూ॥ 5038 లక్షలు కేటాయించబడినది.

## II. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయమునకు సహాయము:

2415 వ్యవసాయ పరిశోధన మరియు విద్య - రూ. 15500.00 లక్షలు

మానవ వనరుల శిక్షణ ద్వారా పశువైద్య, పశుసంవర్థక మత్స్య మరియు సంబంధిత రంగాలలో తగిన అభివృద్ధిని సాధించుట మరియు రాష్ట్రములోని వివిధ సంస్థలకు మరియు రైతులకు ఆధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని బదలీ చేయుట అనునవి విశ్వవిద్యాలయము యొక్క ప్రధాన ఆశయములు. విశ్వవిద్యాలయము, బోధన, పరిశోధన మరియు విస్తరణ కార్యక్రమముల ద్వారా పై ఆశయములు నిర్వర్తించును.

*శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ పరిధిలోని సంస్థలు*

శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయ పరిధిలో 5 వెటర్నరీ విజ్ఞాన శాస్త్ర కళాశాలలు, 1 మత్స్య విజ్ఞాన శాస్ర కళాశాల, 1 డైరీ టెక్నాలజీ కళాశాల, 1 డైరీ టెక్నాలజీ ప్రోగ్రాము, 16 పరిశోధనా కేంద్రాలు, 10 పశుసంవర్థన పాలిటెక్నిక్‌లు, 1 మత్స్య పాలిటెక్నిక్, 2 వెటర్నరీ పాలిక్లినిక్లు మరియు 1 క్రిషి విజ్ఞాన కేంద్రం రాష్ట్రమందలి వివిధ ప్రాంతాలలో పనిచేయుచున్నవి.

శ్రీ వేంకటేశ్వర వెటర్నరీ విశ్వవిద్యాలయము, ముఖ్యముగా మానవవనరుల శిక్షణ ద్వారా, 203 పశువైద్య శాస్త్ర పట్టభద్రులను, 16 మత్స్య శాస్త్ర పట్టభద్రులను, 26 డైరీ టెక్నాలజీ పట్టభద్రులను, 227 పశుసంవర్ధన పాలిటెక్నిక్ డిప్లమోలను, 24 మత్స్య విజ్ఞాన శాస్త్ర డిప్లమోలను, 38 వెటర్నరీ విజ్ఞాన శాస్త్ర పోస్టుగ్రేడ్యుయేట్లను, 3 మత్స్య విజ్ఞాన శాస్ర పోస్టుగ్రేడ్యుయేట్లను మరియు 21 వెటర్నరీ విజ్ఞాన శాస్ర డాక్టరేట్లను తయారుచేసి, రైతులకు సేవచేయడం జరిగినది.

*ఇందిరాగాంధి సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ రిసెర్చ్ ఆన్ లైవ్ స్టాక్ (ఐ.జి.సి.ఎ.ఆర్.యల్)*

రాష్ట్రప్రభుత్వము కడప జిల్లాలోని పులివెందులలో రూ. 386.24 కోట్ల బడ్జెట్‌తో ఇందిరాగాంధీ సెంటర్ ఫర్ అడ్వాన్సుడ్ రిసెర్చ్ ఆన్ లైవ్‌స్టాక్ అను సంస్థను ఏర్పాటు చేయుటకు నిర్ణయించడమైనది. ఇందుకుగాను 2012-13 సంవత్సరములో, భవన నిర్మాణములకొరకు, అంతర్జాతీయ స్థాయి మౌళిక సదుపాయాలు కల్పించుటకు రూ. 5000.00 లక్షలు సమకూర్చడమైనది.

## III. సచివాలయ ఆర్థికసేవలు

3451- సచివాలయ ఆర్థిక సేవలు - రూ 230.78 లక్షలు

❄ ❄ ❄

# మత్స్యశాఖ

శీఘ్రముగా అభివృద్ధి చెందుచున్న వాటిలో మత్స్య పరిశ్రమ రంగము కూడా ఒకటి. రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తికి (జి.ఎస్.డి.పి) తగినంత వాటానందిస్తూ ఆదాయము మరియు ఉపాధిని సమకూరుస్తున్నది. సహజ మరియు కృత్రిమ మత్స్య వనరుల సమతుల్యతను పాటిస్తూ మత్స్య ఉత్పత్తి మరియు సంబంధిత ఉత్పాదనలు పెంచుట దీని ముఖ్య ఉద్దేశ్యము. మత్స్య పరిశ్రమ రంగము ద్వారా తగినంత ఆహార భద్రత, పౌష్టికాహారము, ఆరోగ్యము, గ్రామీణ జీవనోపాధి, విదేశీ మారకద్రవ్యము లభిస్తున్నవి. వీటితోపాటు మత్స్యకారుల సంక్షేమము మత్స్యరంగం యొక్క ముఖ్య ఉద్దేశ్యము. వీటన్నింటికి అనుగుణంగా కేంద్ర మరియు రాష్ట్రాలయొక్క వివిధ పథకాలను ఈ రంగము అమలు చేస్తున్నది.

2012-13 ఆర్థిక సంవత్సరమునకు గాను మొత్తం డిమాండు క్రింద రూ. 23692.78 లక్షలను ప్రతిపాదించడమయినది. ఇందులో ప్రణాళికేతర పథకాల క్రింద రూ. 5258.83 లక్షలు, ప్రణాళిక పథకాల క్రింద రూ. 18433.95 లక్షల మొత్తం చేర్చబడింది. ప్రణాళిక పథకాలలో కేంద్రం వాటా రూ. 7293.45 లక్షలు, రాష్ట్ర ఉజ్జీ వాటాగా రూ. 1940.00 లక్షలు మరియు రూ. 9200.50 లక్షలు సాధారణ రాష్ట్ర ప్రణాళిక పథకం క్రింద చేరి ఉంది.

## I. ప్రణాళికేతర పథకాల వివరములు

జీత భత్యాలకు, కొనసాగుతున్న పథకాల నిర్వహణ కోసం ప్రణాళికేతర పథకములక్రింద రూ.5258.83 లక్షల మొత్తాన్ని కేటాయించడమైనది. శాఖా పథకాలలో ప్రజా పనులు, నిర్దేశ మరియు నిర్వహణ, శిక్షణ, దేశీయ మత్స్య పరిశ్రమలు మొదలగు అంశాలు చేర్చబడి ఉన్నాయి.

| | | | | |
|---|---|---|---|---|
| 1. | ప్రజాపనులు | రూ. | 6.36 | లక్షలు |
| 2. | నిర్దేశ మరియు నిర్వహణ | రూ. | 4944.82 | లక్షలు |
| 3. | శిక్షణ | రూ. | 1.23 | లక్షలు |
| 4. | దేశీయ మత్స్య పరిశ్రమ | రూ. | 306.42 | లక్షలు |
| | మొత్తం | రూ. | 5258.83 | లక్షలు |
| కర్ణాటక ప్రభుత్వము వాటా వసూలు | | రూ. | 205.26 | లక్షలు |
| నికర మొత్తం | | రూ. | 5053.57 | లక్షలు |

## II. ప్రణాళిక పథకాల వివరములు

ప్రణాళిక పథకాలలో (1) కేంద్ర ప్రతిపాదిత పథకాలు (2) సాధారణ రాష్ట్ర ప్రణాళిక పథకాలు ఉన్నాయి.

## 1. కేంద్ర ప్రతి పాదిత పథకాలు

### 1.1 మత్స్యశాఖ నందు ఉత్పత్తి మరియు ఇతర వివరముల సేకరణ, నిర్వహణ మరియు అనుసంధానము (100% కేంద్ర ప్రభుత్వము)

మంచినీటి వనరులు మరియు సముద్ర జలాలలో చేపల పట్టుబడి వివరముల నమోదు పద్ధతిని భారత వ్యవసాయ పరిశోధన సంస్థ క్రమబద్ధీకరించినది. ఈ పథకములో గణాంకశాఖ సంచాలకుల కార్యాలయం నుండి ఉపనియుక్తులై వచ్చిన సిబ్బంది (4) కొనసాగుతారు. మంచినీటి చెరువులు మరియు సాగునీటి చెరువుల ఉత్పత్తి వివరములతోపాటు సముద్ర జలాలలో చేపలు మరియు రొయ్యల వేట చేయు పడవల రాకపోకల వివరాలను 788 గణాంక సిబ్బంది రోజంతా (24 గంటలూ) నమోదు చేస్తారు.

2012-13 సం॥నకు రూ. 900.95 లక్షలు ఆయావ్యయ అంచనాలలో కేటాయించబడినది.

### 1.2 డీజిల్ నూనెపై మత్స్య కారుల అభివృద్ధి తగ్గింపు : (సి.ఎస్.ఎస్. 100%)

హెచ్ ఎస్.డి నూనెపై లీటరుకు రూ.3.00ల తగ్గింపు వున్నది. యాంత్రిక పడవల వారికి వేట చేయు కాలములో పడవకు నెలకు 500 లీటర్ల పరిమితి వరకు తగ్గింపు ఇవ్వబడుతున్నది. దారిద్ర్య రేఖ క్రింద ఉన్న, 10వ పంచవర్ష ప్రణాళిక కంటే ముందు నమోదు అయి వున్న, 20 మీ. కంటె తక్కువ పొడవు గల పడవలకు ఇది వర్తిస్తుంది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో కేంద్ర వాటాగా రూ.150.00లక్షలు కేటాయించడమైనది.

### 1.3 సముద్రపవేట చేయు పడవలను ఆన్‌లైన్ విధానములో రిజిస్ట్రేషన్ చేయుట మరియు బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు జారీ చేయుట

భారత ప్రభుత్వము అన్ని సముద్రతీర రాష్ట్రాలకు, సముద్రములో వేట చేయు చేపల పడవలన్నింటిని ఏకీకృత రిజిస్ట్రేషన్ విధానములో ఆన్‌లైన్ (కంప్యూటర్ల) ద్వారా రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా సూచించినది. అదే విధముగా, తీరప్రాంత భద్రతలో భాగంగా కేంద్ర ప్రభుత్వము, 18 సం॥ పైబడిన తీరప్రాంత మత్స్యకారులందరికీ బయోమెట్రిక్ గుర్తింపు కార్డులు జారీ చేయవలసినదిగా సూచించినది. ఆన్‌లైన్ విధానములో పడవల రిజిస్ట్రేషన్ కొనసాగుచున్నది.

ఈ పథకములో 3,4 విడతలు నమోదు కార్యక్రమము మరియు 22 కంప్యూటర్ కేంద్రాల నిర్వహణ కొరకు రూ. 50.00 లక్షలు ప్రతిపాదించబడినది. 2012-13 సం॥ ఆయావ్యయ అంచనాల ప్రకారం రూ. 50.00 లక్షలు కేటాయించడమైనది.

### 1.4 మత్స్య కారులకు గృహ నిర్మాణ పథకము (సి.ఎస్.ఎస్. 50:50)

ప్రతి గృహం ప్రమాణ వ్యయం రూ.54,250/-లు దీనిలో కేంద్ర ప్రభుత్వం రూ.20,000/- మరియు రూ.15,950/- రాష్ట్రం రాయితీని సమకూరుస్తుంది. ప్రమాణ వ్యయం ఈ పథకము క్రింద రూ.20,000/ కేంద్రప్రభుత్వ రాయితీని "ఇందిరమ్మ గృహనిర్మాణము" చేపట్టిన వారికి ఇవ్వబడును. రాష్ట్ర వాటాను గృహనిర్మాణ శాఖ ఆయావ్యయ కేటాయింపుల నుండి

భరించబడుచున్నది. 2012-13 సంవత్సరములో 2500 మంది మత్స్య కారులు లబ్ది పొందుటకు ఆయావ్యయ అంచనాలలో కేంద్రం వాటాగా రూ. 500.00 లక్షలు కేటాయించడమైనది.

**1.5 చేపల ల్యాండింగ్ కేంద్రాల నిర్మాణం (సి.ఎస్.ఎస్ 75:25)**

ఈ పథకము క్రింద చేపల ల్యాండింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించుటకు, పారిశుద్ధ్య పరిస్థితులు ఏర్పరచటానికి 1) అంతర్వేది పల్లెపాలెం, తూర్పుగోదావరి జిల్లా 2) బియ్యపు తప్ప ప.గో. జిల్లా 3) నిజాం పట్నం హార్బరు రెండవదశ అభివృద్ధి మరియు రూ. 40 లక్షలతో (22 ప్రాంతములలో) అదనపు మౌలిక సదుపాయాల కల్పన ప్రతిపాదించడమైనది. 2012-13 సంవత్సరానికి ఆయా వ్యయ అంచనాలలో కేంద్రవాటాగా రూ. 3697.50 లక్షలు కేటాయించడమైనది.

**1.6 మత్స్య కారులకు సామూహిక బీమా పథకం (సి.ఎస్.ఎస్ 50:50)**

ఈ సామూహిక బీమా పథకము క్రింద ప్రీమియం ఒక్కొక్కరికి రూ.29/-లు. ఈ మొత్తాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా @ రూ. 14.50 చొప్పున ప్రతి మత్స్యకారునికి భరిస్తాయి. మరణం/ శాశ్వత అంగవైకల్యం సంభవించిన సందర్భంలో రూ.1,00,000/-లు పాక్షిక అంగవైకల్యం సంభవించిన సందర్భములో రూ.50,000/-ల మొత్తాన్ని పరిహారముగా చెల్లిస్తారు. 5,05,155 మత్స్య కారులు ఈ పథకము క్రింద లబ్ధి పొందుచున్నారు. భీమా కంపెనికి ప్రీమియము చెల్లించుటకుగాను, కేంద్ర ప్రభుత్వము తనవంతు వాటాను నేరుగా జాతీయ మత్స్య సహకార సంఘాల సమాఖ్య, ఢిల్లీకి విడుదల చేయుచున్నది. రాష్ట్ర ప్రభుత్వము కూడా చనిపోయిన మత్స్యకారుని కుటుంబానికి భీమా చెల్లింపునకు అదనముగా రూ. 1.00 లక్ష ఉదార చెల్లింపుగా చెల్లిస్తున్నది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రాష్ట్ర వాటాగా రూ.200.00 లక్షలు.

**1.7 సహాయ - పొదుపు పథకం : (సి.ఎస్.ఎస్.50:50)**

ఈ పథకాన్ని మత్స్యకారుల లో పొదుపు అలవాటును కలుగ జేయడానికి, చేపలు దొరకని సమయములలో మత్స్యకారులకు సహాయం అందించేందుకు నిర్దేశించడమైనది. సముద్ర జలాల మత్స్య కారులు 8 నెలల కాలం పాటు నెలకు రూ.70/-ల చొప్పున మరియు 9వ నెలలోను, రూ. 40/-, మొత్తం రూ.600/-లను పొదుపు చేయాలి. రూ.1200/-మొత్తాన్ని చేపలు దొరకని సమయములో జీవన భృతిగా లబ్ధిదారునికి మంజూరు చేస్తారు. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ. 360.00 లక్షలు కేంద్ర వాటాగా రూ.180.00లక్షలు మరియు రాష్ట్ర వాటాగా రూ.180.00లక్షలు కేటాయించబడినది. దీని ద్వారా 30,000 మంది సముద్ర మత్స్య కారులు లబ్ధి పొందుతారు.

**1.8 సాంప్రదాయ పడవలు యాంత్రీకరించడం : (సి.ఎస్.ఎస్. 50:50)**

చేపల వేట పడవ ప్రయాణానికి మానవ శ్రమను తగ్గించి, సముద్ర జల మత్స్య కారులు చేపలు పట్టేందుకు క్రొత్త ప్రదేశాలకు వెళ్లడానికి, సకాలములో ల్యాండింగ్ కేంద్రానికి తిరిగి చేరుకోని చేపలను విక్రయించుకోవడానికిగాను అవుట్ బోర్డు మోటరు / ఇన్ బోర్డు మోటరు అమరుస్తూ సంప్రదాయక పడవల యాంత్రీకరణను చేపట్టడమైనది. ఒక్కొక్క పడవకు ఇచ్చే 50% రాయితీ పడవకు రూ.30,000/-. మించకుండా 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.1500.00 లక్షలు కేంద్ర వాటాగా మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటాగా రూ.1500.00 లక్షలు కేటాయించడమైనది. తద్వారా 10000 సంప్రదాయక సముద్ర చేపలు వేటాడె పడవలను యాంత్రీకరించవచ్చును.

**1.9 శిక్షణ, విస్తరణ : (సి.ఎస్.ఎస్. 80:20)**

ఈ పథకము క్రింద మత్స్య కారులు / మత్స్య కృషీవలుల ప్రయోజనం కోసం, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించడమవుతున్నది. 1000 మంది మత్స్య కృషీవలులు / మత్స్య కారులకు శిక్షణ ఇవ్వబడును. 2012-13 సంవత్సరంలో కేంద్రం వాటా రూ.20.00లక్షలు. మరియు రాష్ట్ర వాటా రూ. 5.00 లక్షలు కేటాయించడమైనది.

**1.10 దేశాంతర్గత జలాల్లో చేపలు మరియు రొయ్యల సాగు (సి.ఎస్.ఎస్. 75:25)**

మంచినీటి వనరులలో చేపలు, రొయ్యల సాగును చేపట్టేందుకు ఈ పథకము క్రింద ఈ దిగువ అంశాలను ప్రతిపాదించనైనది.

1. చెరువుల నిర్మాణం : హెక్టారు చెరువు నిర్మాణమునకు ప్రమాణ వ్యయం రూ. 3.00 లక్షల చొప్పున రైతులకు 20% రాయితీ మరియు హెక్టారు చెరువులో ఇన్‌పుట్స్‌నకు ప్రమాణ వ్యయం రూ. 0.50 లక్షలపై 20% రాయితీ రైతులకు ఇవ్వబడుతుంది.

2. జలాశయముల దగ్గరలో చేపల ల్యాండింగ్ సెంటర్లను రూ. 1.00 లక్ష ప్రమాణ వ్యయంతో నిర్మించడం

3. దేశాంతర్గత జలాల మత్స్యకారులకు, చేపల వేట పరికరాలు వలలు, బోట్లు కొనుగోలు ప్రమాణ వ్యయం రూ. 15,000/- పై 20% రాయితీ ఇవ్వబడుచున్నది.

4. ప్రయోగశాలల ఏర్పాటుపై 100% గ్రాంటు.

2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో 1) (40) హెక్టారుల విస్తీర్ణంలో చేపల చెరువుల నిర్మాణం మరియు ఇన్‌పుట్ ఖర్చులు 2) (68) ల్యాండింగ్ సెంటర్లను జలాశయాల వద్ద నిర్మించుటకు 3) (4000) మత్స్యకారులకు వలలు పడవల సరఫరా మరియు 4) (2) వ్యాధి నిర్ధారక ప్రయోగశాలలను నిర్మించడం కొరకు రూ. 300.00 లక్షలు కేటాయించగా, ఇందులో కేంద్ర వాటా రూ. 245.00 లక్షలు మరియు రాష్ట్ర వాటా రూ. 55.00 లక్షలు.

**1.11 ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య కారుల సహకార సంఘముల సమాఖ్య (లి) ను పటిష్ట పరుచుట (సి.ఎస్.ఎస్.50:50)**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్య కారుల సహకార సంఘముల సమాఖ్య లిమిటెడ్ రిటేల్ చేపల విక్రయము చేపట్టినది. ఇందుకుగాను చేపల సేకరణ మరియు విక్రయము చేపట్టుటకు, చేపల రవాణా అనివార్యము. అందువలన చేపల రవాణా చేయుటకుగాను కావలసిన వాహనములు కొనుగోలు నిమిత్తము కేంద్ర వాటా రూ.50.00 లక్షలు 2012-13కు పొందుపరచబడినది.

**2. సాధారణ రాష్ట్ర ప్రణాళిక పథకాలు - నూటికి నూరు శాతం రాష్ట్ర ప్రభుత్వం పథకాలు**

**2.1 మత్స్య సహకార సంఘములకు చేప పిల్లల సరఫరా**

ఈ పథకము క్రింద మత్స్య సహకార సంఘములకు వాటి పరిధిలోగల చెరువులలో వదిలే చేపపిల్లల ఖరీదులో 50% రాయితీ ఇవ్వబడుతున్నది. తద్వార చెరువులలో కావలసిన చేపపిల్లలు వేసుకొని ఉత్పాదకతను పెంచడానికి తోడ్పడుతుంది. ఒక్కొక్క చెరువుకు అయ్యే ప్రమాణ వ్యయం రూ.25,000/- అందులో 50% రాయితీ. 800 చిన్న తరహా / గ్రామ పంచాయితీ నీటి వనరులలో చేప పిల్లల విడుదలకై 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.100.00లక్షలు కేటాయించడమైనది.

**2.2 ప్రభుత్వ మత్స్య విత్తన క్షేత్రముల అభివృద్ధి :**

మత్స్యశాఖ ఆధీనములో 76 మత్స్య విత్తన క్షేత్రములు ఉన్నవి. మత్స్య విత్తన క్షేత్రములను పూర్తి స్థాయిలో వినియోగించుకొనుటకై క్రొత్తగా పెద్ద చేప పిల్లలను పెంచుటకు వీలైన చేప పిల్లల పెంపక చెరువులు నిర్మించుటకు జాతీయ మత్స్య అభివృద్ధి సంస్థ నుండి 90% నిధుల కొరకు ప్రతిపాదించడమైనది. మిగిలిన 10% నిధులను రాష్ట్ర ప్రభుత్వ వాటాగా నిర్ణయించడమైనది. మరియు మత్స్య క్షేత్రముల నిర్వహణకు చిన్న చిన్న మరమ్మత్తులకు వస్తువుల కొనుగోలుకు కొత్త నిర్మాణాలు చేపట్టుటకు, 2012-13 సంవత్సరపు ఆయావ్యయ అంచనాలలో రూ.100.00లక్షలు కేటాయించడమైనది.

**2.3 రొయ్యలు, మత్స్య పరిశ్రమల పథకం క్రింద సిబ్బందిని కొనసాగించడం**

రొయ్యలు, మత్స్య పరిశ్రమ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు గాను (7)గురు సిబ్బంది జీత భత్యాల చెల్లింపు కోసం ఈ పథకం ఉద్దేశించబడినది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.22.00లక్షలు కేటాయించడమైనది.

**2.4 జలసంబంధ ప్రయోగశాలల నిర్వహణ**

రొయ్య పిల్లలు, చేపలు, రొయ్యలు మొదలైన వాటి వ్యాధి నిర్ధారణ పరీక్షల కోసం 8 జలసంబంధ ప్రయోగశాలలు వున్నాయి. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.20.00లక్షలు కేటాయించడమైనది.

**2.5 డీజిల్ నూనెపై అమ్మకం పన్ను మినహాయింపు**

యాంత్రిక, మోటారు పడవలతో చేపలు పట్టే పడవలలో ఉపయోగించే హైస్పీడ్ డీజిల్ (హెచ్.ఎస్.డి) నూనెపై రాష్ట్ర ప్రభుత్వం అమ్మకం పన్ను మినహాయింపు ఈ పథకం ఉద్దేశ్యం. యాంత్రిక పడవలకు నెలకు 3000లీటర్ల వరకు, మోటారు పడవలకు నెలకు 300 లీటర్ల వరకు హెచ్.ఎస్.డి నూనెపై పరిమితి విధించడమైనది. పడవ సొంతదారులకు లీటరు ఒక్కింటికి రూ.6.03 అమ్మకం పన్ను రాయితీ ఉంది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ. 1400.00 లక్షలు కేటాయించడమైనది.

**2.6 సముద్ర చేపల వేట నిషేదకాలములో మత్స్య కారులకు సహాయము :**

ఏప్రిల్ 15వ తేది నుండి మే నెల 31వ తేదీ వరకు 47 రోజుల పాటు కొనసాగే సముద్రములోపు యాంత్రిక మరియు మర పడవల వేట నిషేధ సమయములో వారి జీవనోపాధికి ఏర్పడే ఇబ్బందిని పరిష్కరించుటకు గాను, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రతి మత్స్యకారునికి (47) రోజుల కాలానికి 31 కేజీల చొప్పున ప్రతి మత్స్యకార కుటుంబానికి ఉచితముగా బియ్యం సరఫరా చేస్తున్నది. ఈ పథకం ద్వారా 66,183 మంది (యాంత్రిక మరియు మర పడవల యజమానులు మరియు సిబ్బంది) మత్స్య కారులకు లబ్ధి చేకూరుతుంది. ఈ పథకం కొరకు 2012-13 సంవత్సరమునకు రూ.350.00లక్షలు కేటాయించడమైనది.

**2.7 శీతలీకరణ పెట్టెల సరఫరా**

దేశీయ చేపల విక్రయాన్ని మెరుగు పర్చడానికి మంచులో చేపలను భద్రపరచి, అమ్మేటట్లుగా చూడాలి. పెట్టెకు 50% రాయితీ అనగా రూ.2000/-లకు మించకుండా రాయితీ కల్పిస్తూ చేపల విక్రయదారులకు మరియు మత్స్యమిత్ర గ్రూపు మహిళలకు 10,000 శీతలీకరణ పెట్టెలను సరఫరా చేయుటకు ప్రతిపాదించబడినది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.200.00 లక్షలు కేటాయించడమైనది.

**2.8 మత్స్య పరిశ్రమ శిక్షణ పథకాలు - శిక్షణా వేతనము చెల్లింపు**

రాష్ట్రంలో 5 మత్స్య శిక్షణ కేంద్రాలున్నాయి. ఈ పథకం క్రింద నెలకు రూ. 1000/- వంతున శిక్షణ పొందే వారికి ఉపకారవేతనం చెల్లించే నిమిత్తం, మత్స్య ప్రదర్శనలు నిర్వహించుటకు, శిక్షణ ఖర్చులు మరియు రాష్ట్రీయ మత్స్య సాంకేతిక పరిజ్ఞాన కేంద్రం, కాకినాడ యందు పనిచేయు ఆరుగురు సిబ్బందికి వేతనం చెల్లించే నిమిత్తం 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ. 26.00 లక్షలు కేటాయించడమైనది.

## 2.9 ఆఫ్ కాఫ్ నిర్వహణకు సహాయం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మత్స్యకారుల సొసైటీల సమాఖ్య లిమిటెడ్, హైద్రాబాద్ (ఆఫ్ కాఫ్) ఒక శిఖరాగ్ర సహకార సంఘం. ఈ సమాఖ్యలో రెండు ప్రాంతీయ మత్స్యకారుల సహకార సంఘాలు కలిసి ఉన్నాయి. ప్రభుత్వము సమాఖ్య యొక్క కార్యకలాపాల్ని మెరుగుపరచుకోవలసినదిగా ఆదేశించినది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.30.00 లక్షలు రాష్ట్ర వాటాగా కేటాయించడమైనది.

## 2.10 షెడ్యూల్డు కులాల వారికి ప్రత్యేక అంశ ప్రణాళిక

ఈ ప్రణాళిక షెడ్యూలు కులాల మత్స్యకారులకు, ఇన్‌పుట్ రాయితీ మరియు చేపల చిల్లర విక్రయ కేంద్రాల నిర్మాణ కొరకు మొత్తం రూ. 1650.00 లక్షలు ఆర్థిక సహాయం సమకూర్చడమవుతున్నది.

**1) చేపల ఇన్‌పుట్ సరఫరా :** చేప, రొయ్య పిల్లలు, వలలు, నావలు మరియు ఇతర చేపల వేట పరికరాలు సరఫరా కోసం ప్రమాణ వ్యయం రూ. 10,000/- ఒక్కొక్కరికి 50% రాయితీ అనగా రూ. 5,000/-లు ఇవ్వబడుతుంది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ కేటాయింపులో రూ. 1000.00 లక్షలు ఈ అంశం క్రింద 20,000 షెడ్యూల్డు కులాల మత్స్యకారులకు లబ్ది చేకూర్చడానికి కేటాయించడమైనది.

**2) చేపలు చిల్లర విక్రయకేంద్రాల ఏర్పాటు :** షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ మత్స్యకార యువతను ప్రోత్సహించి చేపల విక్రయ కేంద్రాలు మరియు చేపల ఫాస్ట్ ఫుడ్ కేంద్రాలను పట్టణ మరియు మేజరు గ్రామ పంచాయితీలలో ప్రతి కేంద్రమునకు రూ. 2.00 లక్షల రాయితీ ఇచ్చి ఏర్పాటు చేయడం. ఈపథకం క్రింద రూ. 1.50 లక్షలు విక్రయ కేంద్రం నిర్మాణం కొరకు 100% గ్రాంటుగా ఇవ్వబడును మరియు పరికరాలు కొనుగోలుకై యూనిట్ ఖర్చు రూ. 1.00 లక్షపై 50% రాయితీ ఇవ్వబడును. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ. 650.00 లక్షలు 325 కేంద్రాలను ఏర్పాటు చేసి 1200 ఎస్.సి. మత్స్యకార యువతకు లబ్ది చేకూర్చడానికి కేటాయించబడినవి.

## 2.11 షెడ్యూల్డు తెగల వారికి గిరిజన ఉప ప్రణాళిక

షెడ్యూల్డు తెగలకు చెందిన మత్స్య కారులకు రొయ్య / చేప పిల్లలు, వలలు, నావలు మరియు ఇతర చేపల వేట పరికరాల సరఫరా వంటి వాటి కోసం ఆర్థిక సహాయం సమకూర్చడమవుతుంది. ప్రమాణ వ్యయం రూ.10,000/- లో 50% రాయితీపై అనగా రూ.5,000/-లు ఇవ్వబడుతుంది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో 10,600 మంది మత్స్యకారులు లబ్దిపొందే విధంగా రూ.530.00 లక్షలు కేటాయించడమైనది.

## 2.12 తీర ప్రాంత సమాచార / వార్తాకేంద్రాల నిర్వహణ

974 కి.మీ.ల కోస్తా తీరం వెంబడి 12 తీర ప్రాంత సమాచార / వార్తా కేంద్రాలు వున్నాయి. వాతావరణ హెచ్చరికలు, చేపలు పట్టేందుకు సామర్థ్యం వున్న ప్రాంతాలు, ఇతర సంబంధిత సమాచారాన్ని సముద్రంలోని మత్స్యకారులకు సమాచారం పంపేందుకు మరియు స్వీకరించుట కోసం వాటిని మత్స్య శాఖ అధికార్లు రాత్రింబవళ్ళు నిర్వహిస్తున్నారు. ఈ మొత్తాన్ని సదుపాయాలను మెరుగుపరచడానికి, నిర్వహణకు ఉపయోగించడమవుతుంది. 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.10.00 లక్షలు కేటాయించడమైనది.

## 2.13 సహాయక పడవలకు మరమత్తులు పనులు

ప్రకృతి వైపరీత్యాలలో ఖాళీ చేయించడానికి సహాయ ఏర్పాట్లు మొదలైన వాటికి ఉపయోగించడానికి కొన్ని గుర్తించిన ప్రదేశాలలో అడుగు భాగం సమానంగా ఉన్న ఫైబర్ గ్లాస్‌తో చేయబడి, అవుట్ బోర్డ్‌మోటార్లు కలిగిన సహాయక పడవలున్నాయి. వీటి మరమత్తులకు 2012-13 సంవత్సరానికి ఆయావ్యయ అంచనాలలో రూ.10.00 లక్షలు కేటాయించడమైనది.

## 2.14 మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకము

మత్స్య ఉత్పత్తి / ఉత్పాదకతను పెంపొందించి, పట్టుబడి అనంతర నష్టాలను తగ్గించి, బంధిత మరియు సంవర్ధిత చేపల పెంపకంలో మత్స్యకారుల జీవన ప్రమాణాలను మెరుగుపరిచి వారి సంక్షేమానికి తోడ్పడు విధంగా ఒక సమగ్రమైన మత్స్య పరిశ్రమ అభివృద్ధి పథకము కొరకు రూ. 4752.50 లక్షల అంచనాతో ప్రతిపాదించడమైనది. ఈ ప్రాజెక్టు క్రింద ప్రతిపాదించిన అంశములు

ఎ) చేపల / రొయ్యల ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంపొందించు మరియు పట్టుబడి అనంతర నష్టాలను తగ్గించు పథకాలు అనగా

1) ప్రజనన చేపల నిల్వ కేంద్రాల ఏర్పాటు 2) రోగరహిత రొయ్య విత్తనాలను సరఫరా చేయుట 3) వ్యాధిరహిత ఎల్.వన్నామై సాగుకు అనుబంధ మౌలిక సదుపాయం కల్పన 4) మడ అడవులలో రొయ్య/చేపల సంతానోత్పత్తికి అనుకూలమైన స్థలాలను అభివృద్ధి చేయుట 5) నీటి విశ్లేషణ పరికరాల సరఫరా 6) దేశాంతర్గత జలాల మత్స్యకారులకు బియ్యం సరఫరా 8) అలంకరణ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాలను పెరటి ఆవరణ యందు ఏర్పాటు 9) ఎఫ్.ఆర్.పి. నావల సరఫరా 10) 'లైఫ్‌బోయ్'లు మరియు ఉపకరణాలతో కూడిన సహాయక పడవల సరఫరా 11) పి.టి.జి. (చెంచు)లకు మత్స్య ఉపకరణాల కొనుగోలుకు చేయూత 12) యానాదులు మరియు గిరిజన తెగలకు మత్స్య ఉపకరణాల కొనుగోలుకు చేయూతను చేపట్టుటకు గాను మొత్తం 39856 యూనిట్లకు రూ. 1161.05 లక్షలు కేటాయించబడినది.

బి) మార్కెటింగ్ సదుపాయములను పెంపొందించుటకు పథకాలు అనగా

1) నిజాంపట్నం షిప్పింగ్ హార్బరు, గుంటూరు జిల్లా రెండవ దశ అభివృద్ధి 2) జలాశయముల వద్ద చేపల ల్యాండింగ్ కేంద్రముల నిర్మాణం 3) మత్స్యకార మహిళ (మత్స్యమిత్ర బృందాలకు) చక్రనిధి అందించుట 4) చేపల చిల్లర విక్రయ కేంద్రాల ఏర్పాటు 5) మత్స్యకారులకు మోపెడ్ వాహనాల సరఫరా చేపట్టుటకు గాను మొత్తం 2071 యూనిట్లకు గాను రూ. 1362.50 లక్షలు కేటాయించబడినది.

సి) మౌలిక సదుపాయములు మరియు శిక్షణ సదుపాయములు పెంపొందించుటకు పథకములు అనగా 1) తీరప్రాంత మత్స్యకారుల కొరకు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం 2) జిల్లా మత్స్య శిక్షణా కేంద్రాలు, మత్స్యదర్శిని (అక్వేరియం మరియు నాలెడ్జి సెంటర్)ల నిర్మాణం చేపట్టుటకు మొత్తం 102 యూనిట్లకుగాను రు. 2020.00 లక్షలు కేటాయించబడినది.

డి) జాతీయ మత్స్య అభివృద్ధి మండలి పథకాలు అమలు పరచుటకు రూ. 208.50 లక్షలు రాష్ట్ర వాటా క్రింద ప్రతిపాదించి, ఎన్.ఎఫ్.డి.బి. నుండి 1290.65 లక్షల రాయితీని రాబట్టి పథకాలను చేపట్టుటకు గాను 2012-13 సం॥నకు రూ. 208.50 లక్షలు ప్రతిపాదించబడినది.

**పి. విశ్వరూప్**

పశు సంవర్ధక, పాడి పరిశ్రమ,
మత్స్య మరియు పశువైద్య
విశ్వవిద్యాలయ శాఖామాత్యులు